# ద్వితీయోపదేశ కాండము 29వ అధ్యాయము

## యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన నిబంధన

1 యెహోవా హోరేబులో ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనగాక ఆయన మోయాబు దేశములో వారితో చేయుమని మోషేకు ఆజ్ఞాపించిన నిబందన వాక్యములు ఇవే. 2 మోషే ఇశ్రాయేలీయులనందరిని పిలిపించి వారితో ఇట్లనెను –యెహోవా మీ కన్నులయెదుట ఐగుప్తు దేశమున ఫరోకును అతని సేవకులందరికిని అతని సమస్త జనమునకును చేసినదంతయు, అనగా 3 ఆ గొప్ప శోధనలను సూచకక్రియలను మహత్కార్యములను మీరు కన్నులార చూచితిరి. 4 అయినను గ్రహించు హృదయమును చూచుకన్నులను విను చెవులను యెహోవా నేటివరకు మీకిచ్చి యుండలేదు. 5 నేను మీ దేవుడనైన యెహోవానని మీరు తెలిసికొనునట్లు నలువది సంవత్సరములు నేను మిమ్మును అరణ్యములో నడిపించితిని. మీ బట్టలు మీ ఒంటిమీద పాతగిలి పోలేదు; మీ చెప్పులు మీ కాళ్లను పాతగిలిపోలేదు. 6 మీరు రొట్టె తినలేదు, ద్రాక్షారసమేగాని మద్యమేగాని త్రాగలేదని యెహోవా సెలవిచ్చుచున్నాడు. 7 మీరు ఈ చోటికి చేరినప్పుడు హెష్బోను రాజైన సీహోనును బాషాను రాజైన ఓగును యుద్ధమునకు మనమీదికి రాగా 8 మనము వారిని హతము చేసి వారి దేశమును 8 స్వాధీనపరచుకొని రూబేనీయులకును గాదీయులకును మనష్షే అర్ధగోత్రపువారికిని దాని స్వాస్థ్యముగా ఇచ్చితిమి. కాబట్టి మీరు చేయునదంతయు చక్కగా 9 జరుగునట్లు ఈ నిబంధన వాక్యములను అనుసరించి నడుచుకొనవలెను.

**Deuteronomy 29 :*****Moses calls Israel's mercies to remembrance.*** 29:1 These *are* the words of the covenant, which the LORD commanded Moses to make with the children of Israel in the land of Moab, beside the covenant which he made with them in Horeb. 29:2 And Moses called unto all Israel, and said unto them, Ye have seen all that the LORD did before your eyes in the land of Egypt unto Pharaoh, and unto all his servants, and unto all his land; 29:3 The great temptations which thine eyes have seen, the signs, and those great miracles: 29:4 Yet the LORD hath not given you an heart to perceive, and eyes to see, and ears to hear, unto this day. 29:5 And I have led you forty years in the wilderness: your clothes are not waxen old upon you, and thy shoe is not waxen old upon thy foot. 29:6 Ye have not eaten bread, neither have ye drunk wine or strong drink: that ye might know that I *am* the LORD your God. 29:7 And when ye came unto this place, Sihon the king of Heshbon, and Og the king of Bashan, came out against us unto battle, and we smote them: 29:8 And we took their land, and gave it for an inheritance unto the Reubenites, and to the Gadites, and to the half tribe of Manasseh. 29:9 Keep therefore the words of this covenant, and do them, that ye may prosper in all that ye do.

## నిబంధన శాపములన్నిటిని బట్టి కీడు

10 నీ దేవుడైన యెహోవా నీతో చెప్పిన ప్రకారముగాను నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణముచేసిన ప్రకారముగాను, 11 నేడు నిన్ను తనకు స్వజనముగా నియమించుకొని తానే నీకు దేవుడైయుండునట్లు నీ దేవుడైన యెహోవా నేడు నీకు నియమించుచున్న నీ దేవుడైన యెహోవా నిబంధనలోను ఆయన ప్రమాణము చేసినదానిలోను నీవు పాలుపొందుటకై ఇశ్రాయేలీయులలో ప్రతివాడు, 12 అనగా మీలో ముఖ్యులేమి, మీ గోత్రపువారేమి మీ పెద్దలేమి, మీ నాయకులేమి మీ పిల్లలేమి, మీ భార్యలేమి, నీ పాళెములోనున్న పరదేశులేమి, 13 నీ కట్టెలను నరుకువారు మొదలుకొని నీ నీళ్లు తోడువారివరకును మీరందరు నేడు మీ దేవుడైన యెహోవా సన్నిధిని నిలిచియున్నారు. 14 నేను మీతో మాత్రము కాదు, ఇక్కడ మనతో కూడను ఉండి, నేను మన దేవుడైన యెహోవా సన్నిధిని నిలుచుచున్న వారితోను 15 ఇక్కడ నేడు మనతో కూడనుండని వారితోను ఈ నిబంధనను ప్రమాణమును చేయుచున్నాను. 16 మనము ఐగుప్తుదేశమందు ఎట్లు నివసించితిమో, మీరు దాటి వచ్చిన జనముల మధ్యనుండి మనమెట్లు దాటివచ్చితిమో మీరెరుగుదురు. 17 వారి హేయక్రియలను, కఱ్ఱతోను రాతితోను వెండితోను బంగారముతోను చేయబడినవారి విగ్రహములను మీరు చూచితిరిగదా. 18 ఆ జనముల దేవతలను పూజించుటకు మనోవుడైన యెహోవా యొద్ద నుండి తొలగు హృదయముగల పురుషుడేగాని స్త్రీయేగాని కుటుంబమేగాని గోత్రమేగాని నేడు మీలో ఉండకుండునట్లును, మరణకరమైన దుష్కృత్యమునకు అట్టి మూలమైనది మీలో ఉండకుండునట్లును, నేడు ఈ నిబంధనను మీతో చేయుచున్నాను. 19 అట్టి పనులను చేయువాడు ఈ శాపావక్యములను వినునప్పుడు, మద్యముచేత దప్పి తీర్చుకొనవలెనని నేను నా హృదయ కాఠిన్యమున నడుచుచుండినను నాకు క్షేమము కలుగునని, నేను ఆశీర్వాదము నొందెదనని అనుకొనును. 20 అయితే యెహోవా వానిని క్షమింపనొల్లడు; అట్టివాడు మీలో నుండిన యెడల నిశ్చయముగా యెహోవ ఆకోపమును ఓర్వమియు ఆ మనుష్యుని మీద పొగరాజును; ఈ గ్రంథములో వ్రాయబడిన శాపములన్నియు వానికి తగులును. యెహోవా అతని పేరు ఆకాశము క్రిందనుండకుండ తుడిచివేయును. 21 ఈ ధర్మశాస్త్రగ్రంథములో వ్రాయబడిన నిబంధన శాపము లన్నిటిని బట్టి వానికి కీడు కలుగజేయుటకై యెహోవా ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలోనుండి వానివేరు పరచును.

***The Divine wrath on those who flatter themselves in their wickedness.*** 29:10 Ye stand this day all of

you before the LORD your God; your captains of your tribes, your elders, and your officers, *with* all the men of Israel, 29:11 Your little ones, your wives, and thy stranger that *is* in thy camp, from the hewer of thy wood unto the drawer of thy water: 29:12 That thou shouldest enter into covenant with the LORD thy God, and into his oath, which the LORD thy God maketh with thee this day: 29:13 That he may establish thee to day for a people unto himself, and *that* he may be unto thee a God, as he hath said unto thee, and as he hath sworn unto thy fathers, to Abraham, to Isaac, and to Jacob. 29:14 Neither with you only do I make this covenant and this oath; 29:15 But with *him* that standeth here with us this day before the LORD our God, and also with *him* that *is* not here with us this day: 29:16 (For ye know how we have dwelt in the land of Egypt; and how we came through the nations which ye passed by; 29:17 And ye have seen their abominations, and their idols, wood and stone, silver and gold, which *were* among them:) 29:18 Lest there should be among you man, or woman, or family, or tribe, whose heart turneth away this day from the LORD our God, to go *and* serve the gods of these nations; lest there should be among you a root that beareth gall and wormwood; 29:19 And it come to pass, when he heareth the words of this curse, that he bless himself in his heart, saying, I shall have peace, though I walk in the imagination of mine heart, to add drunkenness to thirst: 29:20 The LORD will not spare him, but then the anger of the LORD and his jealousy shall smoke against that man, and all the curses that are written in this book shall lie upon him, and the LORD shall blot out his name from under heaven. 29:21 And the LORD shall separate him unto evil out of all the tribes of Israel, according to all the curses of the covenant that are written in this book of the law:

## యెహోవా కోపము, రహస్యములు దేవుడైన యెహోవాకు చెందును

22 కాబట్టి మీ తరువాత పుట్టు మీ సంతతివారును దూరదేశమునుండి వచ్చు పరదేశులును సమస్త జనములును ఆ దేశము
యొక్క తెగుళ్లను యెహోవా దానిమీదికి తెప్పించిన సంకటములను చూచి 23 వారు, యెహోవా తన కోపోద్రేకముచేత నశింపజేసిన
సొదొమ గొమొఱ్ఱఅద్మా సెబోయీములవలె ఆ సమస్త దేశమును గంధకము చేతను ఉప్పుచేతను చెడిపోయి, విత్తబడకయు దానిలో
ఏదియు బుట్టకయు దానిలో ఏ కూరయు మొలవకయు ఉండుట చూచి 24 – యెహోవా దేనిబట్టి యీ దేశమును ఇట్లు చేసెనో?
యీ మహా కోపాగ్నికి హేతువేమో? అని చెప్పుకొందురు. 25 మరియు వారు – వారి పితరుల దేవుడైన యెహోవా ఐగుప్తు దేశములో
నుండి వారిని రప్పించిన తరువాత ఆయన తమతో చేసిన నిబంధనను వారు నిరాకరించిరి 26 తామెరుగని అన్యదేవతలను, ఆయన
వారికి నియమింపని దేవతలను, పూజించి వాటికి నమస్కరించిరి. 27 గనుక యీ గ్రంథములో వ్రాయబడిన శాపములన్నిటిని యీ
దేశముమీదికి తెప్పించుటకు దానిమీద యెహోవా కోపము రవులుకొనెను. 28యెహోవా తన కోపోద్రేకముచేతను అత్యుగ్రతచేతను
తమ దేశములో నుండి వారిని పెల్లగించి, నేడున్నట్లుగా వారిని వెళ్లగొట్టి పరదేశము పాలుచేసెను. 29 రహస్యములు మన దేవుడైన
యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు
మనవియు మన సంతతి వారివి యునగునని చెప్పుదురు.

***The ruin of the Jewish nation. Secret things belong unto God.*** 29:22 So that the generation to come of your children that shall rise up after you, and the stranger that shall come from a far land, shall say, when they see the plagues of that land, and the sicknesses which the LORD hath laid upon it; 29:23 *And that* the whole land thereof *is* brimstone, and salt, *and* burning, *that* it is not sown, nor beareth, nor any grass groweth therein, like the overthrow of Sodom, and Gomorrah, Admah, and Zeboim, which the LORD overthrew in his anger, and in his wrath: 29:24 Even all nations shall say, Wherefore hath the LORD done thus unto this land? what *meaneth* the heat of this great anger? 29:25 Then men shall say, Because they have forsaken the covenant of the LORD God of their fathers, which he made with them when he brought them forth out of the land of Egypt: 29:26 For they went and served other gods, and worshipped them, gods whom they knew not, and *whom* he had not given unto them: 29:27 And the anger of the LORD was kindled against this land, to bring upon it all the curses that are written in this book: 29:28 And the LORD rooted them out of their land in anger, and in wrath, and in great indignation, and cast them into another land, as *it is* this day. 29:29 The secret *things belong* unto the LORD our God: but *those things which* are revealed *belong* unto us and to our children for ever, that *we* may do all the words of this law.